కథ

# కొత్త జీవితాలు

ఎం. వెంకటేశ్వరరావు

చేతిలో ఉన్న పుస్తకంలో పట్టుమని పది పేజీలైనా చదవకముందే కరెంట్ పోయింది.

వేసవికాలం.

ఫ్యాను లేకుండా పది నిముషాలుండ లేని తాపం. పడక్కుర్చీలోంచి లేచి అల్మారాలో ఉన్న విసనకర్ర కోసం లేచిన నాకు, వాకిట్లోంచి లోపలికి వస్తున్న వసంత నీడ కన్పించింది. వెనక్కి తిరక్కుండానే...

''వసూ! రెండ్రోజుల్నుంచీ కన్పించలేదు. ఎక్కడికెళ్ళావు?''

''విజయవాడ''

''ఏంటో పని?''

''ఏదైనా ఆశ్రమంలో చేరదామని''

''నిన్ను..చేర్చుకునే ఆశ్రమం ఏదైనా కొత్తగా పెట్టారా?''

''సరస్వతీ సదన్ కొత్తగా పెట్టారని వినెళ్ళాను. అక్కడ పిల్లల్ని, వృద్ధుల్ని, అనాథల్ని, తప్ప మరెవ్వరినీ..''

''చేర్చుకోమనీ మొహం మీదే చెప్పుంటారే..''

''అవును. అక్కణ్ణుంచి గుంటూరులో ఉన్న మరో ఆశ్రమానికీ వెళ్ళాను. కానీ..''

''యవ్వనంలో ఉన్న నీలాంటి వాళ్ళకి ప్రవేశం నిషిద్ధం అన్నారు. అవునా?''

''....''

''అందరూ ఉండి, 24 ఏళ్ళ అనాథనని నువ్వు చెబితే ఎవర్నమ్మతారు చెప్పు''

''విడోననీ చెప్పి చూశాను''

''తక్షణం బయటికి నడవమనుంటారే!''

''ఆఖరికి అంట్లుతోమే పనికూడా సిద్ధపడ్డాను. కానీ వాళ్ళు- 'నీ వయసు ఇక్కడి వాళ్ళకి ఇబ్బందవుతుందని' ఉచిత సలహా ఇచ్చి పంపారు.''

''భేషైన పని చేశారు''

నా మాటలకి వసంతలోని ఆత్మాభిమానం పెల్లుబికి అశ్రురూపంలో చెంపలపై దిగుతుంటే... ఆ వెచ్చదనానికి ఎర్రటి ఆమె చెక్కిలి కందిపోయింది.

''చూడు వసూ! నిన్ను నువ్వు తక్కువగా అంచనా వేసుకుని, ఏ పనైనా చేస్తాననడం, నువ్వు సింప్లిసిటీ అనుకోవచ్చు కానీ, నీ ఆత్మాభిమానాన్ని నువ్వే అన్యుల ముందు అవమానపరుచుకుంటున్నట్టు అన్పించలేదా?''


''అవన్నీ ఆలోచించే స్థితిలో నేను లేను. ఆఖరికి ఆత్మహత్యకి ప్రయత్నించినా...అదీ ధైర్యం చేసి నా దగ్గరికి రావడానికి భయపడ్తోంది.''

''హు..దీనికే నువ్విలా అంటే, నా కష్టాలు చెబితే, నీ దృష్టిలో నేనెన్నిసార్లు ఆత్మహత్య చేసుకోవాలో ఆలోచించి చెప్పు.''

వసంత మౌనంగా, మోకాళ్ళ మధ్య తలుంచుక్కూచుంది.

వసంత 'ఆత్మహత్య' మాటెత్తేసరికి, రెండ్రోజుల క్రితం రాఘవ ఫోన్ చేసి అదే మాట అన్నాడు.

''అలాంటి పిచ్చిపన్లు గురించి ఆలోచించకు. నేను బయల్దేరి వస్తున్నానని'' చెప్పాను.



''ఏమిటో..ఈ జనరేషన్. సంతోషాన్నీ తట్టుకో లేదు. కష్టాన్నీ భరించలేదు. అయినదానికీ, కానిదానికీ వీళ్ళకు తెల్సిందొక్కటే తరుణోపాయం 'ఆత్మ హత్య'. అది ఓ హక్కులా భావిస్తున్నారు. కానీ అది పిరికితనానికి ప్రతీక అని గుర్తించలేకపోతున్నారు''

లేచి, రాఘవకి ఫోన్ చేసి రేపే బయల్దేరి వస్తున్నట్లు చెప్పాను.

నేను ఫోన్లో మాట్లాడటం వసంత విన్నది గాబోలు, తలెత్తి, ''ఊరెళ్తున్నారా?'' అంది.

''నువ్వూ వస్తావా?''

''ఎక్కడికి?''

''ఢిల్లీ..మా రాఘవ దగ్గరకి.''

''నేనెందుకు?''

''నీకు రిలీఫ్‌గా ఉంటుంది. నాకు ప్రయాణంలో తోడుగా నువ్వుంటావు. రేపు ఎ.పి. ఎక్స్‌ప్రెస్‌లో రెండు టిక్కెట్లు బుక్ చేయించాను. ఆలోచించ కుండా బయల్దేరు''

★ ★ ★

ఢిల్లీ రైల్వే స్టేషన్‌కొచ్చి మమ్మల్నిద్దర్నీ రిసీవ్ చేసుకుని, కార్లో ఇంటి దగ్గర దింపి, తనాఫీసుకెళ్ళాడు రాఘవ.

డబుల్ బెడ్రూం ఫ్లాట్. ఇల్లంతా దుమ్ము, ధూళితో ఎక్కడి వస్తువులక్కడ చిందర వందరగా పడున్నాయి. బట్టలు, పేపర్లు, పుస్తకాలు స్థానభ్రంశం చెంది, కొట్టొచ్చినట్లు కన్పిస్తున్నాయి. ఇల్లూడ్చి ఎన్ని నెలలయిందో...

సూట్కేస్ పక్కన బెట్టి, కిందపడ్డ న్యూస్‌పేపర్ తీసుకుని, చూస్తూ కూచున్నాను.

పది నిమిషాల తర్వాత వేడి వేడి కాఫీ తెచ్చిచ్చిన వసంత వైపు ఆశ్చర్యంగా చూశాను.

''అంతగా ఆశ్చర్యపోకండి. ఫ్రిజ్ తెరిచి చూశాను. పాలున్నాయి. కిచెన్లో వెతికితే కాఫీపొడి, పంచదార కన్పించాయి. కాఫీ చేశానంతే'' అంది తనూ కాఫీ తాగుతూ.

''బాత్రూంలో నీళ్ళు పెట్టాను. కాఫీ తాగి, స్నానం చేసి రండి'' అంది.

నేను స్నానం చేసొచ్చేసరికి, లివింగ్ రూమంతా శుభ్రం చేసి, ఎక్కడి వస్తువులక్కడ సర్ది, పది నిమిషాల్లో 'లైవ్లీ'గా మార్చింది వసంత.

ఆశ్చర్యంగా చూశాను. చిర్నవ్వు బదులిచ్చి లోపలి కెళ్ళింది. మరో అర్థగంటలో ఇల్లంతా అద్దంలా సర్ది, వంట చేస్తుంటే, నేనడ్డు చెప్పలేదు.

పేపరు చూస్తూ కూచున్న నాతో..

''వంటైంది భోం చేద్దామా?'' అంది వసంత.

''వంటా?''

''అన్నీ ఇంట్లోనే ఉన్నాయి. చేశాను.''

అంతలో ఫోన్ మోగింది.

రాఘవ పర్మిషన్ చెప్పి ఇంటికొస్తున్నానని చెప్పాడు. అదే విషయం వసంతతో చెప్పాను.

''అయితే వెయిట్ చేద్దాం'' అంది.

మరో అరగంట తర్వాత ఇంటికొచ్చిన రాఘవ ఆశ్చర్యంగా ఇల్లు చూసి, వసంతతో..

''మీకెందుకండి ఈ శ్రమంతా?'' అన్నాడు.

''శ్రమేముంది లెండి. రండి భోం చేద్దాం'' అనేసరికి, రెట్టింపు ఆశ్చర్యంతో...

''భోజనమా?... అందరం హోటల్‌కెళ్దామని వచ్చాను''

చిర్నవ్వే సమాధానంగా, డైనింగ్ టేబిల్ మీద అన్నీ సర్ది వడ్డించింది వసంత.

ఇంటి భోజనం తిన్న తృప్తి తండ్రీకొడుకుల కళ్ళలో కదలాడింది.

భోం చేసి చెయ్యి తుడుచుకుంటూ-

''థ్యాంక్సండీ! చాలారోజుల తర్వాత మంచి ఇంటి భోజనం పెట్టారు''

''ఇందులో ఏముంది చెప్పండి'' అంది వసంత ప్లేట్లు తీస్తూ.

రాఘవ ఆఫీసుకెళ్ళిపోయాడు.

వసంత గదిలో పడుకుంది. నేను హాల్లో కూచున్నాను. నిద్ర రావటం లేదు. టేబిల్ మీదున్న పేపరూ, పెన్నూ తీసుకుని లెటర్రాయటం మొదలెట్టాను.

★ ★ ★

వసంతకి!

పసితనంలోనే తల్లిని కోల్పోయిన రాఘవకి



## ఆశావాదం

తారలు ఎప్పుడూ వార్తల్లో నలుగుతూ ఉంటారు. సెలీనాజైట్లీ కాస్త ఆలస్యంగా వార్తల్లోకి వచ్చింది. ఎప్పుడూ అందంగా కన్పించే ఈభామ తన కొత్తచిత్రం 'నో ఎంట్రీ' గురించి ఈమధ్య మాట్లాడింది. ఇప్పటికీ ఈచిత్రం గురించి అందరికీ తెలిసిపోయింది. 'ఈచిత్రం అన్ని వర్గాల వారినీ అలరిస్తుందన్న నమ్మకం ఉంది' అంటోంది సెలీనాజైట్లీ. ఈ చిత్రం కోసం తానెంతో శ్రమపడ్డానని ఈ చిత్రం తనకి మంచి బ్రేక్‌నివ్వగలదన్న ఆశాభావంతో ఉంది సెలీనా. బెస్టాఫ్‌లక్ బ్యూటీ!

అమ్మా నాన్నా నేనే అయి పెంచి, పెద్దవాణ్ణి చేసి, అమెరికా వరకూ పంపాను. సాధారణ స్కూలు మాస్టరుగా నాకది అసాధ్యమే. తన చదువు, సంస్కారం, తెలివితేటలతో సుసాధ్యమేనని సాధించి చూపిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రాఘవ.

పెళ్ళీడు వచ్చిందని వాడి స్వేచ్ఛని, నా చేతుల్లోకి తీసుకోలేదు. రాఘవ ఆ బాధ్యత నా మీదుంచి తనక్కాబోయే భార్య ఎలా ఉండాలో...తన మనసులోని భావాలు నాముందుంచాడు. అందరూ ఆశ పడేవే.

దూరపు బంధువులమ్మాయి స్రవంతి ఎం.బి.ఎ. చదివి ఉద్యోగం చేస్తోందని, రాఘవకిస్తామని అడిగారు. అమ్మాయిని చూసొచ్చి, రాఘవతో మాట్లాడాను. ఇంటర్నెట్ ద్వారా అమ్మాయి ఫోటోలు చూసి, ఆమెతో మాట్లాడి, ఓ.కే. చేశాక పెళ్ళి పనులన్నీ పదిరోజుల్లో పూర్తయ్యాయి.

అందరూ జంట చూడముచ్చటగా వుందన్నారు. రాఘవది త్వరగా నల్గురిలో కల్సిపోయే మనస్తత్వం కాదు. స్రవంతిది అందుకు భిన్నం. పెళ్ళిలో అందరితో కలుపుగోలుతనంగా మాట్లాడుతుంటే సంతోషించాను.



పెళ్ళయిన వారానికే రాఘవ భార్యతో అమెరికా వెళ్తూ...

''నాన్నా! ఇక్కడ మీరు వంటరిగా ఎందుకు? మీరూ మాతో వస్తే అందరం ఒకే చోట ఉందాం'' అన్నాడు. స్రవంతీ అదే చెప్పింది.

''ఇప్పుడు వద్దురా! జీవితపు ప్రథమాంకంలో ఉన్నారు మీరు. వార్ధక్యపు చరమాంకంలో ఉన్నాన్నేను. కాలు, చెయ్యి ఆడినన్నాళ్ళూ ఇక్కడే వుంటాను'' అన్నాను.

వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు. రెండ్రోజులకోసారి రాఘవ చేసే ఫోను నాలో ఎప్పటికప్పుడు కొత్త ఉత్సాహాన్నిస్తుండేది. ఎందుకంటే పిన్నవయసు నుండే అమ్మ లేకుండా పెరిగిన రాఘవ స్రవంతితో సంతోషంగా జీవితం గడుపుతున్నందుకు. పిల్లల ఆనందం కంటే నాకీ వయసులో కావాల్సిందేముంది.

★ ★ ★

సరిగ్గా ఆర్నెల్ల తర్వాత..రాఘవ ఫోన్లో చెప్పిన మాటలు విని, అచేతనంగా ఎన్ని గంటలు గడిపానో నాకే తెలియదు. నా సంతోషాన్ని సగంలో, రాఘవ ఆనందాన్ని ఆదిలోనే అంతం చేసిన ఆ విషయం రాఘవ మాటల్లో..

''నాన్నా! పెళ్ళయిన వారం రోజులు దాటి అమెరికా వచ్చినా మా ఇద్దరిమధ్యా తడిపొడి మాటలు తప్పితే, మనసు విప్పి మాట్లాడుకోవటం గానీ, శారీరకంగా చేరువవటం గానీ జరగలేదు. కొత్తని సరిపెట్టుకున్నా, స్రవంతి దేనికీ స్పందించడం లేదు. నిలదీస్తే..నిజం చెప్పింది.

'తనకీ పెళ్ళి ఇష్టం లేదనీ, హైదరాబాద్‌లో పనిచేసేటప్పుడు ప్రవీణ్‌తో ప్రేమలో పడ్డానని, అతనిప్పుడు అమెరికాలో ఉంటున్నాడని, ఇప్పట్లో అతను ఇండియాకి వచ్చే అవకాశం లేదు గనుక, తనూ అమెరికా రావడానికి ట్రై చేసినా, ఫెయిలయిందనీ, ఆ సమయంలో అనుకోకుండా నాతో అమె పెళ్ళి జరిగిందని. అయితే ఆమె స్వార్థపుఆంతర్యం, నాతో అమెరికా రావడమేనని తేల్చి చెప్పింది. అందుకే మనసులో లేని మీతో మాట్లాడలేకపోతున్నా. తాదాత్మ్యంతో తనువు సమర్పించలేకపోతున్నా అంది.

ఆ తర్వాత రోజా స్రవంతి కోసం ప్రవీణ్ వచ్చాడు. స్రవంతి మెళ్ళో తాళి తీసి, నా చేతిలో పెడుతూ-

''ఇది తప్పని నాకూ తెల్సు. కానీ మనసు చంపుకుని రాజీపడి మీతో సహజీవనం సాగించలేను. క్షమించండి'' అని చేతులు జోడించి, ప్రవీణ్‌తో వెళ్ళిపోయింది.

మూణ్ణాళ్ళ ముచ్చటగా ముగిసిన పెళ్ళిలో అచ్చటా, ముచ్చటా తీర్చకుండానే రాఘవకి స్రవంతి ఇచ్చిన షాక్ నాదాకా రావడానికి ఆర్నెల్లు పట్టింది.

ఆ తర్వాత అమెరికాలో ఉండలేక రిజైన్ చేసి, ఇదుగో..ఢిల్లీ వచ్చి రెణ్నెల్లయింది.

సున్నిత మనస్కుడైన రాఘవ ఓటమిని తట్టుకోలేక ఈమధ్య మాటల్లో పదే పదే 'ఆత్మహత్య' గురించి ప్రస్తావిస్తుంటే, భయపడి వచ్చాను.

ఇది నా కొడుకు రాఘవ కథ.''

లెటర్రాయటం ఆపి లేచి చూశాను. వసంత ప్రశాంతంగా నిద్రబోతోంది.

పేపర్ తీసుకుని మళ్ళీ లెటర్రాయటం మొదలెట్టాను. ఈసారి వసంతకి కాదు.

రాఘవా!

వసంతని నీకు నా స్నేహితుడి కూతురిగా పరిచయం చేశాను. కానీ వసంత...

ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా పన్జేస్తున్న అమ్మాయి. ఓసారి బజారెళ్ళి వస్తున్న నన్ను వెనక నుండి ఓ టూవీలర్ వేగంగా వచ్చి గుద్దేయడంతో కిందపడ్డాను. కొద్దిగా దెబ్బలు తగిలాయి. దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి వెళ్ళాను.

అక్కడ నర్సుగా పన్జేస్తున్న వసంత, నాకవసరమైన చికిత్స, సేవలు సహనంతో, చిర్నవ్వుతో చేసింది.

సడన్‌గా అక్కడికి ఓ యువకుడు వచ్చి, వసంతని అసభ్య పదజాలంతో నిందిస్తూ ఆమెకీ, అక్కడ డ్యాక్టర్లతో అక్రమ సంబంధం ఉందని, అందరి ముందూ అరుస్తూంటే, భయపడి బెదిరిపోయిన ఆమె లోపలికెళ్ళింది. ఆ తర్వాత అక్కడి సిబ్బంది అతణ్ణి బలవం

## కొత్త ఇన్నింగ్స్

**పెళ్ళిచేసుకుని, రాజకీయాల్లోకి వచ్చాక బొత్తిగా నల్లపూస అయిపోయిన రోజా ఇప్పుడు ఓ తెలుగు చిత్రంలో నటిస్తోంది. వీరుపోట్ల దర్శకత్వంలో లార్స్కోకి చెందిన లగడపాటి శ్రీధర్ నిర్మిస్తున్న ఈ చిత్రంతో ఆమె మళ్ళీ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశాలు ఉన్నట్టున్నాయి. కొత్తదనంతో కూడిన సబ్జెక్ట్ ఈచిత్రానికి ఎసెట్ అంటోంది రోజా. అన్నట్టు ఈ సంస్థ ఇంతకుముందు నిర్మించిన 'ఎవరిగోలవారిదే' చిత్రం తరహాలో ఈ చిత్రం కూడా హిట్ అవుతుందేమో చూడాలి మరి!**

తంగా బయటికి పంపారు. అతడే ఆమె భర్తని తెల్సుకున్నాను.

ఆ తర్వాత, ఈసారి వసంత బజార్లో కన్పించింది. నన్ను గుర్తించి పలకరించింది. ఇంటికోమారు రమ్మని అడ్రస్ చెప్పాను.

సరిగ్గా రెండ్రోజుల తర్వాత ఓ సాయంత్రం..ఓ అమ్మాయి వేగంగా పరుగెత్తుతూ ఇంట్లోకొచ్చింది. 'ఎవరా?' అని చూసి ఆశ్చర్యపోయాను. వసంత వళ్ళంతా గాయాలు. భయంతో వణికిపోతోంది. తల దాచుకోవడానికొచ్చిందని అర్థం చేసుకుని భయం లేదని అభయమిచ్చి, కాఫీ ఇచ్చాను.

ఓ గంట తర్వాత...వసంత చెప్పిన ఆమె కథ ఆమె మాటల్లోనే...

''తల్లీదండ్రీ లేని నన్ను, ఉన్న అన్నయ్య నర్సింగ్ చెప్పించి, ప్రకాష్‌తో పెళ్ళి జరిపించి, బాధ్యత దించుకున్నాడు. పెళ్ళయ్యాక ప్రకాష్ ఇంపొటెంట్ అని, పెళ్ళికి ముందు అతడు చేస్తున్న ఉద్యోగం ఒట్టిదేనని, అతడు కేవలం భార్య సంపాదన మీదే ఆధారపడి బ్రతికే పరాన్నజీవని. తన 'అసమర్థత'ని కప్పిపుచ్చడానికి నా మీద అనుమానాస్త్రం సంధిస్తూ, శాడిస్టులా మారాడు. మానసికంగా, శారీరకంగా చిత్రవధలు పెడ్తుంటే..విడిపోదామన్నా ఒప్పుకోకుండా..తన మీద ఎవరికీ అనుమానం రాకుండా అద్దె అందాల్ని ఇంటికి తీసుకొచ్చి, వాళ్ళ ముందు నన్ను హింసించడం మొదలెట్టాడు. పోలీస్టేషన్లో కంప్లయింటిచ్చాను. ఎస్సై వార్నింగిచ్చేసరికి రెండ్రోజులు ఊర్కుని, మూడోరోజు ఎస్సైతో నాకు అక్రమ సంబంధం అంటగట్టి ప్రచారం చేస్తున్నాడు. డైవోర్సు తీసుకుందామంటే..తన శాడిజాన్ని ఇదుగో..ఇలా..'' అని వీపుమీద వాతల్ని చూపించి- ''మీరు తండ్రిలాంటివారు, ఏదైనా మార్గం చూపించండి'' అని పాదాల మీద పడి భోరున విలపించింది.

మర్నాడు నా స్నేహితుడు లాయర్ శంకర్‌ని కలిసి డైవోర్సు ఏర్పాట్లు చేశాను. లాయర్ నోటీస్ అందుకున్న ప్రకాష్ రెచ్చిపోయి సైకోలా వసంతని చిత్రవధలు పెడ్తుంటే, చివరికి ఉద్యోగం వదులుకుని, అతనికి దూరంగా ఎక్కడైనా తలదాచుకోవాలని ప్రయత్నించి, విఫలమై, చివరికి 'ఆత్మహత్య'కు సిద్ధపడ్డది. మానసికంగా, శారీరకంగా చిత్రవధలు అనుభవించి అలసిపోయిన వసంతకి రిలీఫ్‌గా ఉంటుందని నాతో తీసుకొచ్చాను.

ఇది వసంత కథ కాదు వ్యథ.''

★ ★ ★

రాయటం ముగించి టైము చూశాను. సాయంత్రం నాలుగయింది. వసంత నిద్ర లేచిందల్లే వుంది. అప్పటిదాకా నిశ్శబ్దంగా వున్న కిచెన్లో శబ్దం విన్పిస్తోంది.

టీ తీసుకొచ్చింది వసంత. టీ తాగుతూ..ఎదురుగా కూచున్న వసంతతో-

''ఎటైనా బయటికెళ్దామా?'' అన్నాను.

''చాలారోజుల తర్వాత పరుగెత్తే జీవితానికి ప్రశాంతత లభించింది. ఇవ్వాళ్టికి ఈ అపురూపమైన ఆనందాన్ని అనుభవించనీయండి'' అంది.

''పిచ్చిపిల్లా! జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు. సుఖాలూ, కష్టాలు జీవిత చక్రం చుట్టూ పరిభ్రమిస్తుంటాయి. ఎప్పుడూ సుఖాలే ఉంటే, కష్టాల విలువ మనిషి గుర్తించడు. కష్టాల తర్వాత అందొచ్చే సుఖాల విలువ శాశ్వతంగా, అపురూపంగా ఉంటుంది.''

మౌనంగా వింటున్న వసంత...

''జీవితం ఎటు వెళ్తుందో, ఏమౌతుందోనని భయంగా ఉంది'' అంది కన్నీళ్ళు తుడుచుకుంటూ.

''నో! ఇహపై నీ మొహంలో కన్నీళ్ళు కన్పించకూడదు. విలువైన కన్నీళ్ళని వృధా చెయ్యకు. లైఫ్ ఈజ్ ఎ ఛాలెంజ్. పోరాడి గెలుపు కైవశం చేసుకోవాలి''

అంతలో కాలింగ్ బెల్ మోగింది.

రాఘవొచ్చాడు. లోపలికొస్తూనే...

''నాన్నా! పగలంతా బోరు కొట్టిందా? ఎటైనా బయటికెళ్దాం. తయారవ్వండి'' అన్నాడు.

''ఇవ్వాళొద్దులేరా! రిఫ్రెష్షయిరా!'' అన్నాను.

వసంత టీ తెచ్చి రాఘవ ముందుంచింది.

''మీరు అతిథులు. మీకెందుకండీ ఈ శ్రమ'' అన్నాడు టీ తీసుకుంటూ.

''మీరలా అంటేనే నిజంగా 'శ్రమ' అనుకుంటాను''

టీ తాగి రాఘవ ఫ్రెషప్పయొచ్చాడు.

రాఘవ, నేనూ హాల్లో కూచున్నాం. వసంతనీ పిల్చాను. ఇద్దరికీ నేను రాసిన లెటర్సిచ్చి చదవమన్నాను.

పది నిమిషాలు..నిశ్శబ్దం.

ఇద్దరూ మౌనంగా చదువుకుని, లెటర్ పక్కన బెడుతూ నేనేం మాట్లాడతానో అని తలెత్తారు.

''చూడండి! మీ ఇద్దరికీ...చిన్న వయసులోనే ఎదురైన చేదు అనుభవాలు, మీకు జీవితంపై విరక్తి కలిగేలా చేశాయి. ఆ విరక్తే...మీ ఆలోచనల్ని ఆత్మహత్య వైపునకు మళ్ళించాయి. ఆత్మహత్య ఎప్పుడూ సమస్యకి పరిష్కారం గాదు. బురదలో పడ్డ కాలు పైకి తీసి కడిగి, కొత్త అడుగు వేసే ప్రయత్నం చెయ్యాలిగానీ, బురద అంటిందని కాలుని కోసెయ్యాలనుకోవటం అవివేకం.

జీవితంలో భంగపడ్డంత మాత్రాన భవిష్యత్తు లేదనుకోకుండా మీరిద్దరూ కలిసి 'కొత్త జీవితాన్ని' ఎందుకు ప్రారంభించకూడదు''

వసంత, రాఘవ ఒకరి మొహాలొకరు చూసుకున్నారు.

''రాఘవా! నువ్వు ఆశించి, అందుకోలేని జీవితాన్ని వసంత నీకు పరిపూర్ణంగా అందించగలదు. వసంతా! నువ్వు కోరుకునే ప్రశాంత జీవితాన్ని భద్రతని మా రాఘవ నీకివ్వగలడు. మీ ఇద్దరి మీదా నాకా నమ్మకం ఉంది'' చెప్పటం ముగించాను.

వసంత మౌనంగా లేచి కిచెన్‌లోకి వెళ్ళింది.

★ ★ ★

సరిగ్గా సంవత్సరం తర్వాత...

''నాన్నా! వసంత ప్రెగ్నెంట్ ఇప్పుడు. మీరు తాత కాబోతున్నారు. మాకు కొత్త జీవితాన్ని ప్రసాదించి, మీరింకా ఒంటరి జీవితంతో గడపటం మాకిష్టంలేదు. మాతోబాటు మీరూ కొత్త జీవితం గడుపుదురుగాని..వెంటనే బయల్దేరి రండి'' అని ఫోన్లో రాఘవ చెప్పేసరికి...

మెల్లగా లేచి, ఢిల్లీకి టికెట్ రిజర్వ్ చేయించుకునేందుకు రైల్వేస్టేషన్‌కి బయల్దేరాను.

☆

## తెలుగంటే ఇష్టం

**తెలుగు సినిమాల్లో పరభాషా తారల ప్రవాహం ఎప్పుడూ కొనసాగుతూనే ఉంటుంది. ముత్యం ఫేం కుందూరు రమణారెడ్డి నిర్మిస్తున్న కొత్తచిత్రం 'మొదటిసినిమా'లో పూనమ్ అనే అందాలభామ హీరోయిన్‌గా పరిచయం కాబోతోంది. తెలుగులో సినిమాలంటే నాకెంతో ఇష్టం అని చెప్పే ఈభామ ఈ సినిమా తన కెరీర్‌కి పునాదిగా భావిస్తోంది. ఈ పునాది ఎంత గట్టిగా ఉంటుందో చూడాలి మరి!**

